## మూసీ ప్రత్యేక సంచిక

(సాహిత్య సాంస్కృతిక చారిత్రక మాస పత్రిక)

Vol. : 28 Issue : 3 (2) Spl. Edition January - 2025 ISSN No. : 2457-0796


# వాసిలి వాఙ్మయ భారతి

## అంతర్జాతీయ తెలుగు సదస్సు

**2024 నవంబర్ 27, 28 తేదీలు**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, మద్రాస్ విశ్వవిద్యాలయం సౌజన్యం




గౌరవ సంపాదకులు
ఆచార్య రంకిరెడ్డి రామమోహనరావు

సంపాదకులు
డా. కె.వి.యన్.డి. వరప్రసాద్



నిర్వహణ

**తెలుగు విభాగం**

**ఎస్.వి.కె.పి. & డా॥కె.ఎస్.రాజు ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (అటానమస్)**

Recognized by UGC as "College with Potential for Excellence" Accredited by NAAC with grade 'A'

పెనుగొండ - PIN : 534320, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా

ISSN 2457-0796 UGC CARE List Approved Journals
మూసీ మాసపత్రిక ప్రత్యేక సంచిక సంపుటి -28 : సంచిక - 3 (2) హైదరాబాద్ జనవరి - ౨౦౨౫


| | | | |
|---|---|---|---|
| 25. అర్జునునికి కలిగింది విషాదమా ? నిరాశనా? | - | డా. ఆర్.అరుంధతి, ఆచార్య జి.నరసింహన్ | 158 |
| 26. ఖగోళ రహస్యాల రాజయోగం విశ్వర్షి యోగం | - | డా. మూరే విజయకుమార్ రెడ్డి, డా. బండి కళ్యాణి | 162 |
| 27. విశ్వర్షి వారి మానవహిత హిమసేతువు | - | డా. ఉమ్మిడి శాంతి | 169 |
| 28. విశ్వర్షి 'మానవతత్త్వ దర్శనాలు' - సంక్షిప్త పరిశీలన | - | శ్రీ రుద్రపాక జితేంద్ర కుమార్ | 174 |
| 29. 'పెళ్లి - జీవితం' - వాసిలివారి వైవాహిక దృక్పథాలు | - | డా. కె. సురేష్ బాబు | 179 |
| 30. తత్త్వ పరిమళ కుశేశయం 'నేను' కావ్యం | - | డా. మోగంటి సుధామయి | 182 |
| 31. విశ్వర్షి వాసిలివారి 'ఏడో ఋతువు'లో వలస జీవనం | - | డా. ఎం. వెంకటగౌరి | 186 |
| 32. విశ్వర్షి వాసిలి కవిత్వంలో జీవిత సత్యాన్వేషణ | - | డా. పాండురంగం కాళియప్ప | 191 |
| 33. పెళ్ళి - అనురాగాల బొమ్మరిల్లు | - | డా. ఎమ్.ఆర్.వి.సత్యనారాయణమూర్తి | 198 |
| 34. అమ్మగా అర్థాంగిగా విశ్వమాతగా విశ్వర్షి "నేను" | - | డా. ఎల్. కస్తూరి | 203 |
| 35. విశ్వర్షి వాసిలివారి ఆధ్యాత్మిక లోగిలి | - | డా. బూర్గుల స్వరూప | 209 |
| 36. విశిష్ట తాత్త్విక దృక్పథాల సమిష్టి రూపం - వరిష్ఠ విశ్వర్షి | - | శ్రీ దీవి సుబ్బారావు | 211 |
| 37. విశ్వర్షి సరళ సంస్కృత 'నేను' | - | డా. ఎం. సావిత్రి | 214 |
| 38. విశ్వర్షి వాసిలి వారి ప్రస్థానం | - | శ్రీ మరాఠీ నర్సింహులు, డా. కోలా శేఖర్ | 218 |
| 39. జీవన విధానం - జీవన సంహిత | - | డా. దొంతరాజు లక్ష్మీనరసమ్మ | 221 |
| 40. సిగ్గుపడితే సక్సెస్ రాదు ! | - | శ్రీ కె. వెంకట సుబ్బారావు | 225 |
| 41. మానవ క్షేత్ర దర్శిని విశ్వర్షి జీవన సంహిత | - | డా. ఓ. అన్నమ్మ | 228 |
| 42. వాసిలివారు వెలికితీసిన రహస్యాలన్నీ మనవే | - | డా. బి. సుబ్బలక్ష్మి | 232 |
| 43. అలతి పదాల అల్లికల కవిత్వమే వాసిలి 'జీవన సంహిత' | - | డా. డి. మంగమ్మ | 236 |
| 44. ప్రామాణిక తెలుగు అక్షరానికి సాక్షాత్ సంతకం - విశ్వర్షి వాఙ్మయం | - | డా. కాకరపర్తి దుర్గాప్రసాద్ | 241 |
| 45. మార్గదర్శి 'విశ్వర్షి' | - | శ్రీమతి ఎర్రమిల్లి శారద | 248 |
| 46. విశ్వర్షివాసిలివారి విలక్షణ రచనాకౌశలం, శైలీ రామణీయకత | - | డా. కానుకొల్లు బాలకృష్ణ | 255 |
| 47. డాక్టర్ వాసిలి సక్సెస్ మంత్రం | - | డా. తాళాబత్తుల రామకృష్ణ | 260 |
| 48. విశ్వర్షి 'సాహిత్య ప్రసంగ కౌముది' - యోగపూర్ణిమ | - | డా. అబ్బిరెడ్డి పేరయ్యనాయుడు | 265 |
| 49. ఆధునిక దాంపత్యానికి పెళ్లిపుస్తకమే బ్రతుకుపుస్తకం అయ్యింది | - | డా. జి. భాస్కర్ యాదవ్ | 270 |
| 50. వాసిలి గారిని 'విశ్వర్షి'ని చేసిన మార్మిక గ్రంథం మాస్టరిజం: ప్రజ్ఞాన రహస్యాలు | - | శ్రీ కొరుప్రోలు గౌరినాయుడు | 274 |
| 51. భావోద్రేకాల జీవితం అయినా గెలవాల్సిందే | - | శ్రీమతి కె. అరుణ | 280 |
| 52. 7 TOP SECRETS OF VISWARSHI'S MEDITATION | - | Sri Hari N. Sastry | 283 |
| 53. The Winner's Path An In-depth Analysis of Dr.Vaasili Vasanta Kumar's Motivational Insights | - | Dr. Seelam Srinivasa Rao | 287 |
| 54. విశ్వర్షి వాసిలి 'క్షేత్రదర్శిని' : ఏకాదశ క్షేత్రవిషయజ్ఞత | - | డా. మాదా శంకరబాబు | 290 |
| 55. విశ్వర్షి వాసిలి వాఙ్మయ వరివస్య (ప్రఖ్యాపన ప్రసంగం) | - | శ్రీ జి.వి.జి.కె. మూర్తి | 296 |

ISSN 2457-0796 UGC CARE List Approved Journals
మూసీ మాసపత్రిక ప్రత్యేక సంచిక సంపుటి -28 : సంచిక - 3 (2) హైదరాబాద్ జనవరి - ౨౦౨౫

# భావోద్రేకాల జీవితం అయినా గెలవాల్సిందే

శ్రీమతి కె. అరుణ, తెలుగు అధ్యాపకురాలు, పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల (అ), కాకినాడ
చరవాణి : 94902 95553

డా॥ వాసిలి వసంతకుమార్ గారు రాసిన "Life is Emotional అయినా గెలవాల్సిందే" ఈ రచన చదివినంతసేపు ఇది ఒక వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన రచనగా మరియు ప్రతీ ఒక్కరి జీవితాలలో కనిపించే భావోద్రేకాల జీవిత వాస్తవాలుగా నాకు గోచరిస్తుంది.

"లైఫ్ ఈజ్ ఎమోషనల్ అయినా గెలవాల్సిందే" ఈ రచనను పరిశీలిస్తే ఇందులో మొత్తం 28 అంశాలున్నాయి. అవి 1) అద్వితీయ భావోద్వేగం అమ్మతనం, 2) మనసుకే అనేక తలపుల తలుపులు, 3) దూషణలన్నీ మనసులోని చీకటి కోణాలే, 4) భయాన్ని విస్మరించగలిగితే బ్రతుకంతా విస్తరణే, 5) అభిమానధనులకు అభినందనలెందుకు? 6) కోరిక బలమైనదైతేనే లక్ష్యం స్వంతం, 7) ప్రత్యేకం కాలేకపోతే అపజయమే, 8) అసూయకు మనసే పుట్టిల్లు, మెట్టినిల్లు, 9) మనసు గీసిన చిత్రమే! అయినా... 10) కోపతాపాలతో మనల్ని మనమే శిక్షించుకుంటున్నాం. 11) ఆశీర్వదించినా ఆందోళనా? 12) విశ్వసించకపోతే నిత్యాందోళనే, 13) కొంత ఆందోళనతో మరిన్ని అవకాశాలు 14) మోసాలు, మోహాలు మనల్ని కాకుండా చేస్తాయి, 15) కలిసిన తనువులలో కలవని తలపులు 16) ప్రేమంటే... మనసును తీర్చిదిద్దే జీవకళ, 17) నిరాశ.. నిలువెత్తు ప్రతిబింబం కాకూడదు. 18) పంచగలిగితే పెరగగలం. 19) మనసు.. మనిషి – మతి... గతి – ఇంతే, 20) భావోద్వేగాలే మన బలగాలు, 21) భక్తి ప్రపత్తులూ భావోద్వేగాలే, 22) ఈ దేహం ఉద్వేగ సంపన్న అమృత కలశం. 23) ఆస్తిత్వ మూలాలు మానవత్వ ప్రతీకలు కావాలి, 24) ఆర్ద్రతకు ఆచరణ తోడు కావాలి. 25) మాట చేతల అదృశ్యమైత్రి, 26) సహపంక్తికి సంపూర్ణ సమ్మతి, 27) అంతర్యానానికి త్రికరణ రచన, 28) అవసరానికే మిడిల్ డ్రాప్... జీవితం కొనసాగాల్సిందే...

ఇందులోని 28 అంశాలు కూడా ఎన్నో వైవిధ్యభరితమైన విషయాలను కలిగి ఉన్నాయి. ప్రతీ అంశంలోను జీవిత వాస్తవాలని నిగ్గుతేల్చే విధంగా ఉన్నాయి. ఎవరూ కాదనలేని నిజాలు ఇవి. ప్రతీ వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని చైతన్య పరచుకోవడానికి, జీవితాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుకోవడానికి మార్గదర్శకం ఈ రచన. ఇందులోని కొన్ని అంశాలను గూర్చి ఈ వ్యాసంలో ప్రస్తావిస్తున్నాను.

**అద్వితీయ భావోద్వేగం అమ్మతనం**

ఈ సృష్టికి మూలం అమ్మ, అమ్మ గొప్పతనాన్ని ఎంతో అద్భుతంగా చెప్పారు విశ్వర్షి వాసిలి గారు. "కుటుంబ క్షేత్రంలో రకరకాల ఫల వృక్షాలను పెంచగలతోట మాలి అమ్మ. ఆ సస్యశ్యామల క్షేత్రంలో అన్ని ఫలజాతులకు అందేది ఆ అమ్మతనమే. అయినా ఫలఫలితాలు వేరువేరు. నిజమే తల్లి తన బిడ్డలందరినీ ఒకేలా ప్రేమిస్తుంది. ఒకేలా పెంచుతుంది. కానీ బిడ్డలందరూ ఒకేలా ఉండరు. ఒకచేతికి వున్న వేళ్ళు ఒకేలా ఉండవు కదా! అయినా ఆ వేళ్ళు మన చేతివి కాకుండా పోతాయా? అలాగే ఆ బిడ్డలు వేరువేరుగా ఉన్నా అందరి రంగూ, రుచి, వాసనలు ఆ అమ్మతనం నుండి జాలువారినవే. అవసరానికి తల్లి, తండ్రి తానే కాగలదు. అదీ అమ్మతనంలోని కమ్మదనం. నిజమే. తల్లి ఒంటరిగా అయినా తన పిల్లల్ని కాపాడుకోగలదు, పెంచగలదు. ప్రేమ నిలువెత్తు రూపం అమ్మ అని ఎంతో అద్భుతంగా అమ్మతనాన్ని చెప్పారు రచయిత గారు.

ISSN 2457-0796
మూసీ మాసపత్రిక పరిశోధన సంచిక సంపుటి - 28 : సంచిక - 3 (2) UGC CARE List Approved Journals
హైదరాబాద్ జనవరి - ౨౦౨౫

**మనసులో అనేక తలపుల తలుపులు**

మనిషి యొక్క జనన, మరణాల గూర్చి మరియు మనసు గూర్చిన రహస్యాలు గూర్చి ఇందులో ప్రస్తావించబడ్డాయి. శరీరం ఒక్కటే.. మనసే అనేకాల సంగమం". నిజమే మన శరీరం ఒక్కటే కానీ మన మనసులోని ఆలోచనలు అనేకం. శరీరం మనసులతో మనసైన ప్రవృత్తికి మైత్రి ఏర్పడవలసిందే" ఈమూడింటి సాంగత్యంలోనే భూవలయంలో మనది మైండ్‌ఫుల్ లివింగ్ అవుతుంది. శరీరం ఉంటే సరిపోదు. ముందుకు వెళ్ళడానికి మనసు కావాలి. ఆ మనసుకి మనసైన ప్రవృత్తి కావాలి అప్పుడే మన జీవితం సంపూర్ణమైనట్లు అని అంటున్నారు వాసిలి గారు.

**భావాలన్నీ మనసులోని చీకటి కోణాలే**

మనిషి తన జీవిత మనుగడలో అనేక పొరపాట్లు చేస్తుంటాడు. అందుకే రచయిత "మన జీవితమే ఒక విశ్రాంతి మందిరం అన్నారు. మనకు తెలీకుండా నిద్రిస్తూ నిద్రిస్తూ కాస్త జోగుతాం, ఉలిక్కిపడ్డప్పుడల్లా మనం నిద్రించడం లేదని బుకాయిస్తాం. నిద్రిస్తూ నిద్రించడం లేదని బుకాయించడమే మనం జీవితంలో చేస్తున్న పెద్ద పొరపాటు అని అన్నారు. అంటే మనిషి తప్పు చేసినప్పుడల్లా దాన్ని కప్పిపుచ్చుకోవడానికి బుకాయించి తప్పుమీద తప్పు చేయడం జరుగుతుందని ఈ పొరపాట్లే తప్పిదాలు అవుతుంటాయి. అపజయాలపాలు చేస్తుంటాయి అని మనిషి యొక్క చీకటి కోణాన్ని చూపించారు.

అనుభవం ఎప్పుడూ గొప్పది, జీవితాన్ని తీర్చిదిద్దుతుంది. అందుకే రచయిత ఇలా అంటున్నారు. "గత అనుభవాలే మన తెలివి తేటలవుతుంటాయి. ఈ తెలివితేటలే మనకు జీవించడం నేర్పుతాయి. ఫలితంగా మన జీవితం మనకు దక్కుతుంది.

**భయాన్ని విస్మరించగలిగితే బ్రతుకంతా విస్తరణే**

మనిషి ఏది సాధించాలన్నా మొదట తమ భయాన్ని విడిచిపెట్టాలి. అప్పుడే తన జీవితాన్ని ముందుకు తీసుకుని వెళ్ళగలడు. ఈ విషయం గూర్చి వసంత్‌కుమార్ గారు "మనల్ని మనం ప్రశ్నించుకుంటూ, సమాధానాలు దొరకబుచ్చుకుంటూ ఎదుగుతూపోతున్నట్టుగానే మన భయాలకు కారణాలను, హేతువులను ప్రశ్నించుకుంటూ వాటి మూలాలను ఛేదించుకుంటూ మనపై మనం విశ్వాసం సడలకుండా ముందుకు పోవాలని అంటున్నాడు. మనల్ని ఓడించేవాడు ఎదుటివాడు కాదు. మన ఓటమికి కారణం మనమే. మనలోని భయమే, అభయాలపై పోరాడి గెలుపొందాలనే జీవిత సత్యాన్ని రచయిత గారు తెలియజేసారు.

**అభిమానధనులకు అభినందనలెందుకు ?**

మనము ఎక్కువా అనే గుర్తింపు ఎదుటివారు మనకి ఇవ్వాలని చూస్తుంటాము. మనము తక్కువ అంటే తెగ బాధపడుతాము. అందుకే రచయిత ఇలా అంటున్నారు. "ఈ ఎక్కువ తక్కువలను తూచేది మనమే. ఆ తూకంతో సంతోషపడేది మనమే.. బాధపడేది మనమే.. నిజానికి మనల్ని తక్కువ చేసినా, ఎక్కువ చేసినా మనకు వచ్చేది ఏమీ లేదు. మనల్ని ఎప్పుడూ రక్షించేది "మనకు మన ఆత్మవిశ్వాసమే రక్షాకవచం" మన ఆతమ విశ్వాసమే మన అభినందన మాల అని రచయిత గారు అంటున్నారు.

**కోరిక బలమైనదైతేనే లక్ష్యం స్వంతం**

ఈ భూప్రపంచంలో కోరిక లేని వ్యక్తి అంటూ ఉండదు. ప్రతీ వ్యక్తికి ఎన్నో కోరికలు ఉంటాయి. ఒక్కొక్కరికి ఒక్కొక్క రకంగా ఈ కోరికలు ఉంటాయి. ఆ కోరికలు తీరాలని ప్రతీ ఒక్కరూ ప్రయత్నం చేస్తూనే ఉంటారు. ఈ విషయం గూర్చి వాసిలి గారు "కోరిక బలమైనదైతేనే లక్ష్యం స్వంతం" అని అలాగే కోరిక తీరే విషయంలో మనకుంటూ ఒక అవగాహన ఉండాలని, ఆ కోరిక అవసరం ఏమిటో తెలుసుకుని ఉండాలని అప్పుడే తమ కోరికలు ప్రయత్నాలుగా మారి మంచి ఫలితాలుగా పరిణమిస్తాయని అంటున్నారు.

**ప్రయత్నం కాలేకపోతే అపజయమే**

మనలో అనేకమైన కోరికలు ఉంటాయి. ఆ కోరికలు తీరాలని బలంగా అనుకుంటాము. కానీ బలంగా అనుకున్నంత మాత్రాన ఆ కోరిక తీరిపోదు. అదే విషయాన్ని వాసిలి గారు "మనలో కోరిక ఎంతలా బలమైనది అయినప్పటికీ ప్రయత్నం,

పట్టుదల, తెలివి, అనుభవం - ఈ నాల్గిందిలో ఏ ఒక్కటి లోపించినా కోరిక మరింతగా అందనిదే అవుతుందని అంటున్నారు. చాలా మంది ఏదైనా కోరికను చెబితే అది చాలా పెద్ద కోరిక తీరదు అని అంటుంటారు. కానీ వాసిలి గారు "అవకాశం లేనిదే కోరిక పుట్టదు... ప్రయత్నించనిదే కోరిక సిద్ధించదు" అని అంటున్నారు. వాస్తవమే ఏ కోరిక అయినా అవకాశం లేకుండా పుట్టదు.

**అసూయకు మనస్సే పుట్టిల్లు, మెట్టినిల్లు**

అసూయ అనేది ప్రతీ మనిషిలోను ఎంతోకొంత ఉంటుంది. ఆ అసూయకు మన మనసే పుట్టిల్లు మరియు మెట్టినిల్లు కూడా. ఈ అసూయ వల్లఅనేక అనర్థాలు జరుగుతాయి. అందుకే ఈ అసూయని వాసిలి గారు "మానసిక వ్యాధిగా చెప్పారు" అలాగే "మనలో అసూయలు, అనుమానాలు కూడా మన జీవనయానాన్ని ఆటంకపరుస్తుంటాయ"ని తేల్చి చెప్పారు.

**నిరాశ.. నిలువెత్తు ప్రతిబింబం కాకూడదు**

జీవితంలో ప్రతీదీ అనుకున్నది అనుకున్నట్టూ జరగదు. ఆ నిమిషం మనిషి నిరాశకి లోనూ ఇంతే నా జీవితం అనుకుంటే ముందుకు సాగలేడు. చీకటి వచ్చింది అంటే దాని వెనుకే వెలుగు కూడా వస్తుంది అని ఆలోచించగలిగితే లక్ష్యాన్ని సాధించగలడు. ఇదే విషయాన్ని వాసిలి గారు "ఆశ అడుగంటి ఇక జీవితంలో ఎదుగుదల ఉండదన్న నిస్పృహ - ఇంతటి నిట్టూర్పులోను, అంతటి నిరుత్సాహ ఆవరణలోనూ ఆసరా కోసం తడుముకుంటూ అయినా అడుగులు వేయగలిగితే ఎక్కడో ఒక చోట పట్టు దొరకకపోదు" అని అంటున్నారు. అలాగే ప్రతీకూల దృక్పధంతో కాకుండా సానుకూల దృక్పధంతో ఉండాలని అంటున్నారు. సానుకూల దృక్పధం వుంటే ఏదైనా సాధించవచ్చు. "లైఫ్ ఈజ్ ఏమోషనల్ అయినా గెలవాల్సిందే" ఈ రచనలో ఉన్న ప్రతీ అంశం కూడా మన జీవితాలకి అద్దం పడుతుంది. ఎవరైనా సమస్యను చూపిస్తారు కానీ పరిష్కారాన్ని చెప్పరు. కానీ వాసిలి వసంతకకుమార్ గారు సమస్యను, సమస్య యొక్క తీవ్రతను, సమస్య యొక్క పరిష్కారాన్ని ఎంతో అద్భుతంగా వర్ణించారు. మనిషిలోని భావోద్వేగాలన్నింటిని ప్రతీ అంశములోను చిత్రించారు. ఈ రచన చదువుతున్నంత సేపు "నేను ఏమిటి?" అనే ఆలోచన మొదలైంది. ఇందులో ప్రతీ విషయం వ్యక్తిత్వం వికాసానికి దోహదపడేలా ఉన్నాయి. సంఘంలో ఒక మంచి వ్యక్తిగా మార్పు చెందడానికి ఎంతగానో తోడ్పడే రచన అని నిస్సందేహంగా చెప్పగలను.

**ఆధార గ్రంథాలు**

1. "Life is Emotional" అయినా గెలవాల్సిందే - డా॥ వాసిలి వసంతకుమార్